

మాట్లాడుతున్న ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి

## గండ్ర గెలుపును ఎవరూ ఆపలేరు

**ఎంపీపీ తిరుపతిరెడ్డి**

శాయంపేట : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర గెలుపును ఎవరూ ఆపలేరని, మండలం నుంచి భారీ మెజార్టీ ఖాయమని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ అత్యంత బలంగా ఉందన్నారు. సిరికొండ, గండ్ర వర్గాలను సమన్వయం చేశామని, వాంతా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. రమణారెడ్డి గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో గ్రామాలను ప్రగతిపథంలో నడిపించారన్నారు. మండలంలో ఎక్కడ చూసినా గండ్ర చేసిన అభివృద్ధి కనిపిస్తుందని, కళ్లుండీ ప్రతిపక్ష నేతలు చూడలేకపోతున్నారన్నారు. ఓట్ల కోసం గండ్రను విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్న నాయకుడికి ప్రజలు ఓటుతోనే గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, వంగాల నారాయణరెడ్డి, రాంశెట్టి లక్ష్మారెడ్డి, చంద్రమౌళి, రాజేందర్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే గండ్ర, జడ్పీ చైర్‌పర్సన్ రోడ్ షో

శాయంపేట, నవంబర్ 19 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోడ్‌షోలో పాల్గొంటారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. సాయంత్రం 5 గంటలకు శాయంపేట, రాత్రి 7 గంటలకు ఆరెపల్లి, 8 గంటలకు మైలారం గ్రామాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బీఆర్ఎస్‌ది సంక్షేమ పాలన

- అన్ని రంగాల్లో నియోజకవర్గ అభివృద్ధి
- సీఆర్ నగర్‌కు 40 డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చా..
- మిషన్ భగీరథతో తాగునీటి సమస్య తీర్చా..
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- భూపాలపల్లి అభ్యర్థి వెంకటరమణారెడ్డి
- మంచి మనసున్న గండ్రను గెలిపించండి
- మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి

కృష్ణకాలనీ/మొగుళ్లపల్లి, నవంబర్ 19 : బీఆర్ఎస్‌ది సంక్షేమ పాలన అని, ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పట్టణంలోని 3వ వార్డు సీఆర్‌నగర్ బాంబుల గడ్డలో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, స్థానిక కౌన్సిలర్ పిల్లలమర్రి శారదా నారాయణ ఆధ్వర్యంలో, మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం, పాత ఇస్సిపేట, చింతలపల్లి, ఇస్సిపేట గ్రామాల్లో నిర్వహించిన ప్రచారాల్లో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి గండ్ర పాల్గొనగా స్థానిక మహిళలు మంగళ హారతులతో వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ సీఆర్‌నగర్ వాసులు 2009లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు సహకరించానని, కాలనీకి కరెంట్, తాగునీటిని అందించానన్నారు. కాలనీలో కొంత మందికి ఇండ్ల పట్టాలు రాలేదని తన దృష్టికి వచ్చిందని, తాను గెలిచిన వెంటనే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో రూ. 30 కోట్లతో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించానన్నారు. సీఆర్‌నగర్‌లోని 40 కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చానన్నారు. ఇండ్లురాని వారికి గృహలక్ష్మి కింద నిర్మించి ఇస్తానన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో భూపాలపల్లి అన్ని రంగాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఒక్క అవకాశమివ్వాలని దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని, వారి మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. సీఎం కేసీఆర్ మరో ఐదేండ్ల అభివృద్ధికి అవసరమైన మ్యానిఫెస్టోను విడుదల చేశారని, గెలిచిన వెంటనే అమలు చేస్తామన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం పదేండ్లుగా పని చేస్తున్న బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని గండ్ర కోరారు.



మొగుళ్లపల్లి : రంగాపురంలో మాట్లాడుతున్న గండ్ర, పక్కన సిరికొండ

### మంచి మనుసున్న గండ్రను గెలిపించండి

**-ఎమ్మెల్సీ మధుసూదనాచారి**

నియోజకవర్గ ప్రజల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ప్రజలను కోరారు. సీఆర్ నగర్ బాంబుల గడ్డకు ఒక ప్రత్యేక చరిత్ర ఉందని, కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం అభివృద్ధి లేక ప్రజలు దుర్భర జీవితం గడిపేవారన్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత సీఎం కేసీఆర్ సహకారంతో డ్రైనేజీలు, అంతర్గత సీసీ రోడ్లు నిర్మించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొంది ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించారన్నారు. అన్నం పెట్టిన బీఆర్ఎస్‌ను ప్రజలు మరిచి పోవద్దని, బతుకు దెరువునిచ్చిన కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలంటే గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, కౌన్సిలర్లు జక్కం రవి కుమార్, మంగళపెల్లి తిరుపతి, సజ్జనపు స్వామి, నూనె రాజు, ధార పూలమ్మ, కో ఆప్షన్ సభ్యురాలు కమల, నాయకులు వడ్లకొండ తిరుపతి, పోలవేని అశోక్, కరీం, సింగవవేని చిరంజీవి, పూర్ణ, శ్రీకాంత్, బానాల రాములు, మల్యాల శ్రీనివాస్, ప్రభాకర్, మాచర్ల రాంచందర్, బొల్లవుని అశోక్, అమృత అశోక్, మొగుళ్ల తిరుపతి, నాంపల్లి సమ్మక్క, బుర్ర రాజు, శ్రీకాంత్ పటేల్, అశోక్, తిరుపతమ్మ, స్వప్న, టీబీజీకేఎస్ నాయకులు, మొగుళ్లపల్లి మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాతా సంజీవరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేశ్, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, దోమకుంట్ల రమేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



కృష్ణకాలనీ : 28వ వార్డులో శ్రేణుల ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో వివరణ
- గండ్రను గెలిపించాలని వినతి

కృష్ణకాలనీ, నవంబర్ 19 : బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్‌నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూ కాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీ శ్ రెడ్డి, కౌన్సిలర్ నూనె రాజు ప్రచారం చేశారు. అలాగే 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 14వ వార్డు జంగేడు, 18వ వార్డులో గాంధీనగర్, 20, 21వ వార్డుల్లోని శాంతినగర్, హనుమాన్‌నగర్, 23, 24, 25 వార్డుల్లోని కారల్‌మార్క్స్‌కాలనీ, 26వ వార్డు టీ–2 క్వార్టర్స్, 30వ వార్డు రెడ్డికాలనీలో స్థానిక కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, పిల్లలమర్రి శారదానారాయణ, దార పూలమ్మ, నాగు ల శిరీషా దేవేందర్‌రెడ్డి, జక్కం రవికుమార్, మేకల రజితామల్లేశ్, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారికాశ్రీనివాస్, మాడ కమలా లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. 4వ వార్డు రాజీవ్‌నగర్‌కాలనీలో ఇన్‌చార్జి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, 5,6 వార్డుల్లోని యాదవకాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 7వ వార్డు సీ–2 క్వార్టర్స్‌లో ఇన్‌చార్జి రత్నం సమ్మిరెడ్డి, 13వ వార్డు కాశీంపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 15, 28 వా ర్డుల్లోని కాకతీయకాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీచారి, 19వ వార్డులో ఇన్‌చార్జి గుమ్మడి భాగ్యలక్ష్మి, 20వ వార్డు శాంతినగర్‌లో వార్డు అధ్యక్షుడు రడపాక రమేశ్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాడ హరీశ్‌రెడ్డి, దొంగల ఐలయ్య, ఇర్ఫాన్, కమల, సింగనవేణి చిరంజీవి యాదవ్, కవ్వంపెల్లి శేఖర్, గండి శ్రీనివాస్, పెసరు నాగరాజు, శ్యామ్, మధూకర్‌రెడ్డి, మామిడి కుమార్, మేనం రాజేందర్, చిత్రంజన్, శ్రీకాంత్ పటేల్, పోలవేని మహేందర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో..**

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మున్సిపాలిటీలోని 16, 17, 22, 29వ వార్డుల్లో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా నాయకులు, ప్రజాప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సుభాష్‌కాలనీ, రాంనగర్, లక్ష్మీనగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, 29వ వార్డు ఇన్‌చార్జి అల్లూరి కుమార్, 22వ వార్డు అధ్యక్షుడు కట్కోజుల రాజు, సీనియర్ నాయకులు బుర్ర సదానందం, పందిళ్ల మొగిలి, శ్రీనివాస్‌రెడ్డి, దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, చుక్క బాలరాజు గౌడ్, భాస్కర్, సుధాకర్, భూమయ్య, రమేశ్, సాయి, అదిత్య, రాధ, స్వప్న, అనిత, కవిత, విజయలక్ష్మి, సరిత, రాధ, భూక్యా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**రేగొండలో..**

రేగొండ : మండల కేంద్రంతో పాటు గడిపల్లెలో టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో జిల్లా నాయకుడు మోడెం ఉమేశ్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు గండ్ర గెలుపునకు దోహద పడతాయన్నారు. కార్యకర్తలు ప్రభుత్వ పథకాలతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గండ్ర గెలుపుకోసం కృషి చేయాలన్నారు. ప్రచారంలో ఎంపీటీసీ మైస సుమలత, భిక్షపతి, ఐలి శ్రీధర్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామాల పాపిరెడ్డి, గోగుల అశోక్‌రెడ్డి, గుంటోజు కిషన్, పత్తి బుచ్చిరెడ్డి, మాచర్ల లింగమూర్తి, రూపిరెడ్డి లింగారెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, సుమన్ రెడ్డి,కళ్లెం రవి, ఏనుగు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**టేకుమట్లలో..**

టేకుమట్ల : మండలంలోని వెంకట్రావ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆదివారం ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను, మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు గండ్ర భూపాల్‌రెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, రవి, నేరెళ్ల శ్రీను, పెరుమాండ్ల చంద్రకళామొగిళి, నేరెళ్ల రామకృష్ణ, పల్లెర్ల తిరుపతి, ఊటుపల్లి శ్రీను, అక్రమ్, లచ్చిరెడ్డి, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేటలో..**

శాయంపేట : మండలంలోని కొప్పులలో ఆదివారం సర్పంచ్ గోలి మాధురీ మహేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, గ్రామ అధ్యక్షుడు మధుసూదన్, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫేస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. శాయంపేటలో ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్, నాయకులు గిద్దెమారి సురేశ్, బేరుగు గోపి, బేరుగు సాగర్, రాజేందర్, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కారుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్ : పట్టణంలోని లక్ష్మీనగర్‌లో..



రేగొండ : ప్రచారం చేస్తున్న నాయకులు



టేకుమట్ల : మహిళలకు పథకాలు వివరిస్తున్న శ్రేణులు



శాయంపేట : కొప్పులలో ఇంటింటా ప్రచారం